మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
సోమవారం | 08 | జూన్ | 2026 పేజీలు : 10

# ఎరువుల పంపిణీలో పారదర్శకతకు ఏపీఎఐఎంఎస్ 2.0 దోహదం



2వ పేజీలో

- రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువుల పంపిణీ జరగాలి
- కౌలు రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి
- కృత్రిమ కొరత, మళ్లింపులను అరికట్టేందుకు విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు టెలికాన్ఫరెన్స్

**అమరావతి/ విశాఖపట్నం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రూపొందించిన ఏపీఎఐఎంఎస్ 2.0 వ్యవస్థను విజయవంతంగా అమలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఎరువుల పంపిణీని ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా అమలు చేసే అంశంపై ఆదివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. కొత్త విధానం అమలుతో కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఎరువుల పంపిణీపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి జిల్లా, క్షేత్రస్థాయిలో విజిలెన్స్ బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కృత్రిమ డిమాండ్, ఎరువుల మళ్లింపు, రైతుల్లో అనవసర ఆందోళనలను అరికట్టాలని ఆదేశించారు. వివిధ పంటలకు అవసరమైన ఎరువుల వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన

## డిజిటల్ ఇండియాలో 'అదృశ్య గ్రామం' మైనకోట..?

- ఆధార్ లేదు..రేషన్ లేదు.. ప్రభుత్వ లెక్కల్లో ఉందో లేదో తెలియని గిరిజన కుగ్రామం
- 78 ఏళ్ల స్వాతంత్ర్యం.. మైనకోటకు ఇంకా మౌలిక హక్కులే అందని నిజం..!
- అభివృద్ధి కథనాల వెనుక చేదు నిజం..మైనకోటపై ప్రభుత్వాల నిర్లక్ష్యం బట్టబయలు..!



2వ పేజీలో

**గూడెంకొత్తవీధి , జూన్ 07 ( మనం న్యూస్ ) :** సాంకేతికతతో ప్రపంచం పరుగులు పెడుతున్న ఈ కాలంలో, డిజిటల్ ఇండియా పేరుతో దేశం అభివృద్ధి దిశగా దూసుకెళ్తున్న వేళ, అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలంలోని గాలికొండ పంచాయతీ పరిధిలో ఉన్న మైనకోట గిరిజన కుగ్రామం మాత్రం ఇప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయింది. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా, ఈ గ్రామ ప్రజలకు కనీస గుర్తింపు పత్రాలు, మౌలిక సదుపాయాలు అందకపోవడం ఆందోళన కలిగిస్తోంది. దాదాపు ఐదు దశాబ్దాలుగా సుమారు 25 గిరిజన కుటుంబాలు

## సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విమల్ కుమార్ యాదవ్, దంపతులు




2వ పేజీలో

**సింహాచలం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** ఢిల్లీ హైకోర్టు గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ విమల్ కుమార్ యాదవ్ , వారి సతీమణి సత్య ప్రభ తో కలిసి ఈరోజు సింహాచలంలోని శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన గౌరవనీయులైన న్యాయమూర్తి దంపతులకు ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి కె. తిరుమలేశ్వరరావు

## నేడు అనంతగిరిలో 'పీజీఆర్ఎస్'..మండల ప్రజలనుండి అర్జీలు స్వీకరణ

**అనంతగిరి , జూన్ 07 ( మనం న్యూస్ ) :** మండలంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండల స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండల ప్రజలు తమ భూ సమస్యలు, సంక్షేమ పథకాలు, ఇతర ప్రజా సమస్యలపై నేరుగా అర్జీలు స్వీకరణ జరుగుతుం దని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల



పరిష్కారానికి మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు.

# ఎరువుల పంపిణీలో పారదర్శకతకు ఏపీఎఐఎంఎస్ 2.0 దోహదం

ఒకటి తరువాయి కల్పించాలని తెలిపారు. పంటల సరళి, అంచనా డిమాండ్ ఆధారంగా మండల స్థాయిలో ముందస్తుగా ఎరువుల నిల్వలు ఉంచాలని సూచించారు. గత ఏడాది ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కృష్ణ, కాకినాడ జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం తయారు చేసినటువంటి ఎఫ్ ఎఫ్ ఎస్ ద్వారా ఎరువులు బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని, మిగతా 26 జిల్లాల్లో ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా ఎరువులు కొనుగోలు జరుగుతుందని వెల్లడించారు. ఎరువుల పంపిణీ ప్రక్రియకు ఆటంకం కలిగించేలా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. సీఎం కార్యదర్శి రాజమౌళి మాట్లాడుతూ ఎరువుల మళ్లింపును అరికట్టేందుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారులు ప్రతిరోజూ విశ్లేషణాత్మక నివేదికలు సమర్పించాలని, రైతుల సమస్యల పరిష్కారానికి రియల్‌టైమ్ గ్రీవెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాల మధ్య ఉత్తమ విధానాలను పంచుకుంటూ సమస్యల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీఎఐఎంఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి రైతులకు పారదర్శక, వేగవంతమైన ఎరువుల పంపిణీని నిర్ధారించాలని అన్ని జిల్లాల అధికారులకు సమావేశం ముగింపులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ జిలానీ ఏపీఎఐఎంఎస్ 2.0 అభివృద్ధి పురోగతి, జిల్లాల సన్నద్ధతపై వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రైతు సేవా కేంద్రాలకు (ఆర్ఎస్‌కేలు) లాగిన్ వివరాలు అందజేసినట్లు తెలిపారు. ఖరీఫ్-2025 ఈ-క్రాప్ బుకింగ్ పరిధిలో ఉన్న రైతుల జాబితాను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ఎరువుల రిటైలర్లు, పీఏసీఎస్‌లను ఏపీఎఐఎంఎస్ 2.0లో నమోదు చేసి సంబంధిత రైతు సేవా కేంద్రాలకు అనుసంధానం చేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల రైతులు తమకు సమీపంలోని గుర్తింపు పొందిన రిటైలర్ల ద్వారా ఎరువులను కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన సాధారణ ఎరువుల సిఫార్సుల ఆధారంగానే ఎరువుల కేటాయింపు జరుగుతుందని చెప్పారు.

## సింహాచలంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విమల్ కుమార్ యాదవ్, దంపతులు

ఒకటి తరువాయి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో న్యాయమూర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వారికి వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు వారికి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను మరియు చిత్రపటాన్ని అందజేశారు.

## అమ్మవారి జాతరలో 'సత్యహరిశ్చంద్ర' నాటక ప్రదర్శన

**సింహాచలం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి సోదరి శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మ అమ్మవారి పండుగను పురస్కరించుకుని, సోమవారం జరగనున్న 'తొలేళ్ళు' వేడుకల సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా, గుంటూరుకు చెందిన శ్రీ శివ శక్తి నాట్య మండలి వారిచే ప్రసిద్ధ 'సత్య హరిశ్చంద్ర' నాటకాన్ని పుష్కరిణి సత్రం ఎదురుగా సోమవారం రాత్రి 9 గంటలకు ప్రదర్శించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఈఓ వెంకట్రావు మాట్లాడుతూ, "అమ్మవారి జాతర మహోత్సవాల్లో భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రోత్సహించాలి. భక్తులందరూ తరలివచ్చి నాటక ప్రదర్శనను తిలకించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలి," అని పిలుపునిచ్చారు. గ్రామ పెద్దలు, భక్తులు ఈ నాటకాన్ని వీక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# 'అదృశ్య గ్రామం' మైనకోట..?

ఒకటి తరువాయి ఈ గ్రామంలో నివసిస్తున్నప్పటికీ, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు వంటి ప్రాథమిక హక్కులు కూడా పూర్తిస్థాయిలో అందని పరిస్థితి నెలకొంది. గ్రామం అధికారిక రికార్డుల్లో సక్రమంగా నమోదై ఉందా లేదా అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇటీవల పీవీటీజీ సర్వే నిమిత్తం గ్రామానికి చేరుకున్న యువకులు పేతురు, రమేష్ అక్కడి పరిస్థితులను చూసి చలించిపోయారు. కొండలు, లోయలు, గుంటలు దాటుకుంటూ గ్రామానికి చేరుకోవాల్సిన దుస్థితి ఉందని వారు తెలిపారు. గ్రామస్తులు ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయ సేవలు పొందాలంటే సుమారు 30 కిలోమీటర్ల మేర కాలినడకన ప్రయాణించాల్సి వస్తోందని వెల్లడించారు. గ్రామంలో పాఠశాల లేకపోవడంతో విద్య పూర్తిగా అందని ద్రాక్షగా మారింది. ఇప్పటివరకు గ్రామం నుంచి ఒక్కరు కూడా విద్యను అభ్యసించలేదని స్థానికులు చెబుతున్నారు. అలాగే అత్యవసర సమయంలో వైద్య సేవలు అందక అనారోగ్య సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు మరింత కష్టాలను ఎదుర్కొంటున్నారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, మైనకోట వంటి మారుమూల గిరిజన గ్రామాల వాస్తవ పరిస్థితులు మాత్రం భిన్న చిత్రాన్ని చూపిస్తున్నాయని పలువురు విమర్శిస్తున్నారు. కనీస రహదారి సౌకర్యం, విద్యా సంస్థ, వైద్య సేవలు, ఆధార్ మరియు రేషన్ వంటి ప్రాథమిక హక్కులు కూడా అందని ఈ గ్రామం పరిస్థితి అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ, ప్రజాప్రతినిధులు స్పందించి మైనకోట గ్రామానికి రహదారి, విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, ఆధార్, రేషన్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామస్తులను ప్రధాన స్రవంతిలోకి తీసుకు రావాలని గ్రామ ప్రజలు, సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. "డిజిటల్ ఇండియా"లో ఇంకా గుర్తింపు కోసం ఎదురు చూస్తున్న మైనకోట గిరిజనుల ఆవేదనకు ప్రభుత్వం ఎప్పుడు స్పందిస్తుందో చూడాల్సి ఉంది.





# వైభవంగా ఔలియ షా ఖామూష్ వలి బాబా(ర అ) వారి 83వ ఉర్సు చందనోత్సవం

**విశాఖపట్నం, జూన్ 07 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం, అల్లిపురం యత పేట రోడ్డు లో వెంచేసి యున్న హజరత్ సయ్యద్ లాల్ షా ఔలియా షా ఖామూష్ వలి బాబా వారి 83వ ఉర్సు నేడు వైభవంగా జరిగింది .ఉర్సు కార్యక్రమం లో భాగంగా ఆదివారం ఉదయం ఫకీర్ మేళా,సాయంత్రం 5గంటలనుంచి, రాత్రి 8గంటల వరకు అల్లిపురం పరిసర ప్రాంతాల్లో సందల్ జులూస్ కార్యక్రమం,అనంతరం రాత్రి 8.30గంటలకు, హజరత్ ఖామూష్ వలి ఔలియ వారికి మజార్ పై సందల్, చాదర్ సమర్పణ, ఫాతేహా ఖాని, తబురుక్ వితరణ, ఆమ్ దావత్ కార్యక్రమం జరిగింది. ఉర్సు కార్యక్రమం లో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్,టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు మహమ్మద్ నజీర్, టీడీపీ దక్షిణ నియోజకవర్గం ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్,పాల్గొని ఔలియ షా ఖామూష్ వలి బాబా (ర అ ) వారి మజార్ కు పవిత్ర చాదర్ ను సమర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం డి నజీర్ విచ్చేసిన వారి అందరికి ముందుగా సలాములు తెలియజేసి,మాట్లాడుతు ఔలియ షా ఖామూష్ వలి బాబా (ర అ ) ముస్లిం సమాజం లో అందరూ బాగుండాలని కోరుకునే వారని తన చరిత్ర బట్టి తెలుస్తోందని, ముస్లిం లె కాకుండా ప్రతీ ఒక్కరూ ఆయన భక్తులే నని, ఆయన నేడు ఉర్సు సందర్భంగా ప్రతి ఒక్కరూ వచ్చి ప్రార్ధనలు చెయడం, ఎంతో పవిత్రం అని, తాను కుడా సమాజంలో అంతా బాగుండాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్ కే కాలేషా, టీడీపీ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ స్టేట్ మైనార్టీ సెక్రటరీ అబ్దుల్ అనీఫ్, హాజీ మీర్ అబ్బాస్ హుసేన్, రహమతుల్లా,





షేక్ జుబేర్,ఎం డి గౌస్, దర్గా కమిటీ అధ్యక్షులు అన్సార్ వలి,వైస్ ప్రసిడెంట్ కమాల్, కార్యదర్శి రంజాన్,జాయింట్ సెక్రటరీ ఎస్ కే గౌస్,రబ్బానీ,షేక్ కాలేషా, ఎస్ కె అన్సార్ వలి తదితరులు పాల్గొన్నారు.ఉర్స్ జులూస్ కార్యక్రమం లో దమాల్ పార్టీ ప్రత్యేక ఆకర్షణ భక్తులను ఆకట్టుకుంది. నగరం లో ఆయా పరిసర ప్రాంతాల నుంచి ముస్లిం సోదర, సోదరీ మణులు ఉర్సు మహోత్సవం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూన్ 8..ఈ రోజు కచ్చితంగా చేపలు ఎందుకు తినాలి


## చేపలు ఎందుకు తినాలో మనం న్యూస్ ప్రత్యేక కథనం

**అనకాపల్లి / చీడికాడ , జూన్ 07 ( మనం న్యూస్ ) :** హిందూ ఆచార వ్యవహారాలు పండితులు పూర్వపు పెద్దలు సూచించిన ఘడియలు, వారు నిర్ణయించిన కాలానుగుణ ప్రత్యేకతలతో కొనసాగుతుందనేది జగమెరిగిన సత్యం. ప్రతి ఏడాది జూన్ 8న ప్రతి ఒక్క హిందువు చేపలు తినాలని పెద్దలు పండితులు చెబుతుంటారు. దానికి గల ప్రత్యేకత ఏమిటో మనం న్యూస్ దినపత్రిక నేటి తరానికి అందిస్తున్న ప్రత్యేక కథనం. భానుడి భగభగలు, ఉక్కిరిబిక్కిరయ్యే ఉక్కపోతలతో జనాలను ఊపిరి సలపకుండా చేసిన రోహిణి కార్తె ముగింపు దశకు చేరుకుంది. తెలుగు పంచాంగం ప్రకారం, జూన్ 8 (సోమవారం) నుంచి మృగశిర కార్తె అధికారికంగా ప్రారంభం కానుంది. సూర్యుడు రోహిణి నక్షత్రం నుండి మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించే కాలాన్ని మృగశిర కార్తెగా పిలుస్తారు. ఈ కార్తె ప్రారంభమైందంటే చాలు, ఎండల తీవ్రత తగ్గి ఆకాశం మేఘావృతమౌతుంది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో తొలి వానలు కురవడం మొదలవుతుంది. అందుకే ఈ కార్తెను రైతులు వ్యవసాయ పనులకు శుభసూచికగా భావిస్తారు. అయితే, ఈ రోజున చేపలను ఎందుకు తినాలని చెబుతున్నారు.. దీని వెనుక గల కారణాలేంటో ఇప్పుడు చూద్దాం. మృగశిర కార్తె అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది చేపల వంటకాలు. ఈ రోజున ప్రతి ఇంట్లోనూ చేపల కూర లేదా చేపల





ఫ్రై వండుకోవడం ఒక ఆచారంగా వస్తోంది. ఈ రోజు చేపలు తినడం వెనుక కేవలం సంప్రదాయమే కాదు, బలమైన శాస్త్రీయ, ఆరోగ్య కారణాలు కూడా దాగి ఉన్నాయి. మృగశిర కార్తె అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది చేపల వంటకాలు. ఈ రోజున ప్రతి ఇంట్లోనూ చేపల కూర లేదా చేపల ఫ్రై వండుకోవడం ఒక ఆచారంగా వస్తోంది. ఈ రోజు చేపలు తినడం వెనుక కేవలం సంప్రదాయమే కాదు, బలమైన శాస్త్రీయ, ఆరోగ్య కారణాలు కూడా దాగి ఉన్నాయి. ఎండకాలం నుండి వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారినప్పుడు, మానవ శరీరంలో ఉష్ణోగ్రత అకస్మాత్తుగా పడిపోతుంది. ఈ శీతోష్ణస్థితి మార్పుల వల్ల జ్వరం, జలుబు, దగ్గు వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు (ఆస్తమా) వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఎండకాలం నుండి వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారినప్పుడు, మానవ శరీరంలో ఉష్ణోగ్రత అకస్మాత్తుగా పడిపోతుంది. ఈ శీతోష్ణస్థితి మార్పుల వల్ల జ్వరం, జలుబు, దగ్గు వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు (ఆస్తమా) వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. చేపలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని ( ఇమ్యూనిటీ) పెంపొందించి, బాక్టీరియా, వైరస్‌లతో పోరాడే శక్తినందిస్తాయి. అంతేకాకుండా, ఈ సీజన్‌లో చేపలు తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత సమతుల్యంగా మారి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. చేపలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని (ఇమ్యూనిటీ) పెంపొందించి, బాక్టీరియా, వైరస్‌లతో పోరాడే శక్తినందిస్తాయి. అంతేకాకుండా, ఈ సీజన్‌లో చేపలు తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత సమతుల్యంగా మారి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. హైదరాబాద్‌లో ప్రసిద్ధి చెందిన బత్తిన సోదరుల చేప ప్రసాదం పంపిణీ కూడా ఈ మృగశిర కార్తె రోజే ప్రారంభమవుతుంది. దేశం నలుమూలల నుండి ఆస్తమా, శ్వాసకోశ వ్యాధిగ్రస్తులు ఈ చేప ప్రసాదాన్ని తీసుకోవడానికి తరలివస్తారు. 2026 పంచాంగం ప్రకారం జూన్ 8వ తేదీ రాత్రి వేళ కార్తె ప్రవేశిస్తున్నందున, అదే సమయం నుండి ఆస్తమా రోగులకు ఈ ప్రసాద పంపిణీ జరగనుంది. శాకాహారులు ఈ రోజున చేపలకు ప్రత్యామ్నాయంగా బెల్లం, ఇంగువ కలిపిన మిశ్రమాన్ని లేదా చింతచిగురు వంటకాలను తింటారు. మొత్తానికి, మారే కాలానికి అనుగుణంగా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెద్దలు ప్రవేశపెట్టిన ఒక అద్భుతమైన జీవనశైలి విధానమే ఈ మృగశిర కార్తె వేడుక. శాకాహారులు ఈ రోజున చేపలకు ప్రత్యామ్నాయంగా బెల్లం, ఇంగువ కలిపిన మిశ్రమాన్ని లేదా చింతచిగురు వంటకాలను తింటారు. మొత్తానికి, మారే కాలానికి అనుగుణంగా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెద్దలు ప్రవేశపెట్టిన ఒక అద్భుతమైన జీవనశైలి విధానమే ఈ మృగశిర కార్తె వేడుక. తెలుసుకున్నారు కదా ఇక సిద్ధం కండి చేపల కూర తినేందుకు.



# దేవరాపల్లిలో అల్లు వారి చలివేంద్రం..వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చిన దాతలు

**దేవరాపల్లి , జూన్ 07 ( మనం న్యూస్ ) :** కీర్తిశేషులు అల్లు సత్యనారాయణ మూర్తి, ముత్యవమ్మ దంపతుల జ్ఞాపకార్థం దేవరాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్‌లో ఆదివారం 'అల్లు వారి చలివేంద్రం' నిర్వహించారు. సత్యనారాయణ మెడికల్ స్టోర్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంతకు వచ్చిన ప్రజలకు, బాటసారులకు చల్లని మజ్జిగ, మంచినీరు అందించారు. ఎండలు మండిపోతున్న వేళ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ సేవా కార్యక్రమం కొనసాగింది. దాదాపు 800 మందికి పైగా మజ్జిగ, మంచినీరు అందించి దాహం తీర్చినట్లు నిర్వాహకులు తెలిపారు. అల్లు సత్యం మూర్తి మాట్లాడుతూ, "మా తల్లిదండ్రుల పేరు చిరస్థాయిగా ఉండాలని, వేసవిలో ప్రజలకు చల్లదనం పంచాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ఈ చలివేంద్రం ఏర్పాటు చేస్తాం . సేవే మానవత్వం" అని అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో అల్లు జానకి, అల్లు శ్రీనివాసరావు, అల్లు జై సూర్య, వెచ్చ రాజేష్, రాయపరెడ్డి రాము, రామరాజు, దాసరి వెంకన్న, బొడ్డు వెంకటరావు, తోట అచ్చిబాబు, బండారు దాసు, వనుము శ్రీనివాసరావు, గోవిందా, మీనాక్షి, హైమతో పాటు పలువురు చిన్నపిల్లలు ఉత్సాహంగా పాల్గొని సేవలందించారు. సంతకు వచ్చిన రైతులు, కూలీలు, వృద్ధులు చలివేంద్రం వద్ద సేద తీరారు. "ఈ ఎండలో చల్లటి మజ్జిగ ఇచ్చి మా దాహం తీరుస్తున్నారు. వారి సేవ అభినందనీయం" అని స్థానికులు అల్లు కుటుంబ సభ్యులను కొనియాడారు. ప్రతి




ఏటా వేసవిలో ఈ తరహా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రకటించారు.

# అగ్రవర్ణాల కేనా రాజ్యసభ సీట్లు!!?

**- ఎస్టీల దరిచేరని రాజ్యసభ సీట్లు!??**

**- గిరిజనులలో ప్రారంభమవుతున్న వ్యతిరేకత!??**

**అల్లూరి జిల్లా , జూన్ 07 ( మనం న్యూస్ ) :** స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి స్వతంత్ర పరిపాలన ప్రారంభమైనప్పటి నుండి అగ్రవర్ణాలకి ఆధిపత్యం లభిస్తుంది తప్ప గిరిజన తెగలకు సుమచిత స్థానం లభించడం లేదనడానికి నిదర్శనాలు ఎన్నో. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన తమకు అనుకూలంగా ఉన్న తమ అనునయులకే పగ్గాలు అందించేందుకు కృషి చేస్తున్నారే కానీ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన గిరిజనులను పట్టించుకోవడంలేదని నాటి నుండి నేటి వరకు గిరిజనులలో మనోవేదన కొనసాగుతూనే ఉంది. రిజర్వేషన్ ల పేరుతో ఎన్నికల్లో సీట్లు కేటాయించే నేతలు గిరిజనులు అధికంగా ఉన్నచోట్ల వారికి టిక్కెట్లు ఇవ్వడం ప్రారంభించారు. అది వారి స్వలాభం కోసం వారు పదవులను పొందేందుకు అధిక ఎమ్మెల్యేలు గెలవాలని ఎంపీలు గెలవాలని భావించి మొక్కుబడిగా టిక్కెట్లు ఇస్తున్నారని అభిప్రాయాలు లేకపోలేదు. అయితే ఇన్నేళ్లు అవుతున్న రాజ్యసభలో గిరిజనులకు అవకాశం లభించకపోవడం వీరు చేసుకున్న పాపమో లేక అగ్రవర్ణాల శాపమో అంతు చిక్కడం లేదని గిరిజన సంఘ నేతలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రాజ్యసభ సీట్లు కేటాయించిన ప్రభుత్వం లో గిరిజనులకు అవకాశం దక్కకపోవడంతో గిరిజనులు మండిపడుతున్నారు. రాజ్యసభ సభ్యుల సీట్లు యెప్పుడు అగ్ర కులాల వారికేన ఎస్టి లకు ఇవ్వరా! అని కొంతమంది గిరిజన సంఘ నేతలు ప్రశ్నిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ప్రస్తుతం ఏర్పడిన అల్లూరి జిల్లా నుంచి బొర్ర విజయరాణి, ఆమె భర్త నాగరాజు పార్టీకి కృషి చేస్తూ పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని, అప్పట్లో పాడేరు నియోజకవర్గం గా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లి గ్రామాల్లో చైతన్యం తీసుకు వచ్చిన కుటుంబీకులు వారేననీ, నేడు రహదారులు ఏర్పడి ప్రతి గ్రామానికి జీపులు కార్లు వెళ్తున్నాయి కానీ నాడు కాలినడకన ప్రయాణించి ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఉన్నప్పుడు పార్టీ విజయానికి వారి కృషి ఎంత వర్ణించినా కష్టమేననీ, విజయ రాణి పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీకి సేవలు అందిస్తూఉన్నారు. నేటికీ ఆ కుటుంబానికి ఎటువంటి పదవులు లభించలేదని అయినప్పటికీ పార్టీకి కృషి చేస్తూనే ఉన్నారన్నారానే ఈ ప్రాంతంలో అధికంగా ప్రజలు చెబుతున్నారు. ఒక్క విజయ రాణి యే కాకుండా, తెలుగుదేశం పార్టీ కోసం నాటి నుండి నేటి వరకు తమ స్థిర ఆస్తులను విక్రయిస్తూ పార్టీ అభివృద్ధికి సహకరించిన అనేకమంది ఉన్నారని అటువంటి వారిని గుర్తించి గిరిజనులకు సైతం రాజ్యసభలో సీట్లు దక్కేలా చూడాలని ఈ విషయం తెలుగుదేశం పార్టీ అధిష్టానం దృష్టి సారించాలని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పలువురు గిరిజన సంఘ నేతలు గిరిజన నేతలు తెలుగుదేశం పార్టీ అభిమానులు కోరుతున్నారు.

# ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు

**మాజీ 87వ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం**

**విశాఖపట్నం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** జీవీఎంసీ స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా ముగిశాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ 87వ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తిరుమల నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాకర్స్ పార్కులో కరాటే మాస్టర్ కిషోర్ సారధ్యంలో సుమారు 40 మంది బాలబలికలుకు కరాటే కోచింగ్ ఇవ్వడం జరిగిందని నేటి సమాజంలో ముఖ్యంగా బాలికలకు ఆత్మరక్షణ శారీరక దృఢత్వానికి ఈ కరాటే చాలా ఉపయోగం రాష్ట్ర ప్రభుత్వం జీవీఎంసీ వారు ఏర్పాటు చేసిన ఇలాంటి సమ్మర్ క్యాంపులు మరింత మంది వినియోగించుకొని ఈ సమ్మర్ క్యాంపు పిల్లలకు ఒక మధురమైన జ్ఞాపకం అని అన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీ తిరుమల సంక్షేమ సంఘం ప్రతినిధులు విశ్వేశ్వరరావు ,పరమానందం, సన్యాసిరావు, వెంకట్రావు కామరాజు, రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సెక్రటరీలో వరలక్ష్మి, జానకి బాల బాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన జీవీఎంసీ వేసవి

## క్రీడా శిక్షణా శిబిరాలు : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు శుక్రవారం ఘనంగా ముగిశాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ వివరిస్తూ విశాఖ నగర పరిధిలోని పది జోన్లలో మే 25 నుండి జూన్ 5 వరకు ఉదయం 6.00 గంటల నుండి 8.00 గంటల వరకు ఈ శిబిరాలు నిర్వహించడమైనదని, పిల్లల శారీరక, మానసిక వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ క్రీడాంశాలలో ఈ శిక్షణా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. శిబిరాల కాలంలో ప్రతిరోజూ వివిధ క్రీడల్లో అనుభవజ్ఞులైన కోచ్‌ల ఆధ్వర్యంలో సుమారు 12 వేల మంది విద్యార్థులకు శిక్షణ అందించబడిందన్నారు .అంతేకాకుండా, శిబిరాలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా డైట్ కూడా అందజేయడం జరిగిందన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ వేసవి క్రీడా శిక్షణా శిబిరాల ముగింపు కార్యక్రమాలు జూన్ 6న జీవీఎంసీ పరిధిలోని పది జోన్లలో ఘనంగానిర్వహించబడ్డాయని,జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.నల్లనయ్య, అందరు జోనల్ కమిషనర్లు, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు ఈ క్రీడా శిక్షణ శిబిరాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎటువంటి లోపాలు లేకుండా ప్రణాళికాయుతంగా వేసవి క్రీడా శిక్ష శిబిరాలు ముగిసే వరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారని జీవీఎంసీ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు పాల్గొని



విద్యార్థులను అభినందించి, వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో సహాయ సహకారాలు అందించిన శిక్షణ నిపుణులను , క్రీడా సంఘాల ప్రతినిధులను అభినందించి వారిని సన్మానించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చేందుకు జీవీఎంసీ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పేర్కొన్నారన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు క్రీడారంగంలో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారన్నారు. ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ముగింపు కార్యక్రమాలలో జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య , అందరు జోనల్ కమిషనర్లు,స్పోర్ట్స్ డైరెక్టర్ ఈ. అప్పలరాజు,ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వరరావు, క్రీడా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషాశ్రీ, జీవీఎంసీ అన్ని జోన్ల జోనల్ కమిషనర్లు, వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోచ్‌లు, క్రీడా శిక్షణ నిపుణులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





# కదిలించిన వృద్ధుడి దీనస్థితి..దేవుడిలా వచ్చి ఆదుకున్న జనసేన నేతలు

**గోపాలపట్నం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** మంచాన పడి దీనస్థితిలో ఉన్న పక్షవాతం బాధితునికి జనసేన పార్టీ నాయకులు అండగా నిలిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 89వ వార్డు చంద్రనగర్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానిక చంద్రనగర్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి పక్షవాతంతో బాధపడుతూ, గత కొంతకాలంగా మంచానికే పరిమితమయ్యాడు. సంపాదన లేకపోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ వార్డ్ అధ్యక్షులు పెతకంశెట్టి శ్యామ్ సుధాకర్ తక్షణమే స్పందించారు. బాధితునికి ప్రభుత్వ పెన్షన్ ఇప్పించేందుకు అవసరమైన 'సదరం' వికలాంగుల ధృవీకరణ పత్రాన్ని ఆయన స్వయంగా చొరవ తీసుకుని సంపాదించారు. ఆ సర్టిఫికెట్‌ను పెన్షన్ ప్రక్రియ నిమిత్తం నేరుగా బాధితుడి ఇంటికి వెళ్లి అందజేశారు. బాధితుడి ఇంట్లోని అత్యంత దయనీయమైన ఆర్థిక పరిస్థితులను గమనించిన వార్డ్ అధ్యక్షులు పెతకంశెట్టి శ్యామ్ సుధాకర్, జనసైనికులతో కలిసి ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా నిత్యావసర సరుకులను (రేషన్) అందజేశారు. బాధితునికి త్వరలోనే ప్రభుత్వ పెన్షన్ వచ్చేలా పూర్తి బాధ్యత తీసుకుంటామని ఈ సందర్భంగా వారు భరోసా ఇచ్చారు. అత్యంత క్లిష్ట పరిస్థితిలో ఉన్న ఈ కుటుంబానికి సహాయం చేయడానికి దాతలు ఎవరైనా ఉ



ంటే ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, ఆయన నిరంతర ప్రజాసేవ స్ఫూర్తితోనే తాము ఈ సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ఈ సందర్భంగా జనసేన నాయకులు స్పష్టం చేశారు. సమాజంలో అట్టడుగున ఉన్న ఆపన్నులను ఆదుకోవడమే జనసేన లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు లంకి అప్పలరాజు, ప్రేమ్, వంశీ, తేజ, సంపాల్ చిన్ని పాల్గొని బాధితుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి



**సింహాచలం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి విమల్ కుమార్ యాదవ్ , వారి సతీమణి సత్య ప్రభ తో కలిసి ఆదివారం సింహాచలంలోని శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు.?ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తి దంపతులకు ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి కె. తిరుమలేశ్వరరావు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో న్యాయమూర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వారికి వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు వారికి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను మరియు చిత్రపటాన్ని అందజేశారు.

# పెంచిన ఇంధన ధరలు వెంటనే రద్దు చేయాలి : వామపక్షాలు డిమాండ్




**మధురవాడ , జూన్ 07 ( మనం న్యూస్ ) :** పెంచిన ఇంధన ధరలపై వామపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడ్డాయి. విశాఖ జిల్లా మధురవాడలో జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మరుపిళ్ల పైడిరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వి కృష్ణారావు మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధానికి దిగాయని, హార్మోజ్ జలసంధిని అమెరికా దిగ్బంధనం చేయడంతో మన ఇంధన, ఎరువుల నౌకలు నిలిచిపోయాయన్నారు.

ఆయిల్ నిక్షేపాలు హస్తగతం, ప్రపంచంపై ఆధిపత్యమే అమెరికా లక్ష్యమని, ఇరాన్ మన మిత్రదేశమని, బ్రిక్స్ కూటమిలో భాగస్వామిని అభివృద్ధి చెందుతున్న దేశాలకు నాయకత్వం వహించిన విదేశాంగ విధానం మనదని, కేంద్ర బిజెపి ప్రభుత్వం 145 కోట్ల దేశప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి అమెరికాకు దాసోహమవుతోందన్నారు. తాము చేయని నేరానికి భారత ప్రజలపై పెనుభారాలు వేస్తోందని విమర్శించారు. 10 రోజుల్లో 4సార్లు పెట్రోలు, డీజిల్ ధరలు ప్రతి లీటరు పైన రూ.8లు పెంచిందన్నారు. వాణిజ్య వంటగ్యాస్ సిలెండరు ధర రెండుసార్లు 993042 = 1035 రూ॥లు పెంచిందని, సిఎన్జి ధర ప్రతి కేజీకి రూ.4లు పెంచడం వలన నిత్యావసర వస్తువుల ధరలు భగ్గుమంటున్నాయన్నారు. పెట్రోలు, డీజిల్ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేసిన అదనపు పన్నులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు జూన్ 9న న రాష్ట్ర వ్యాపితంగా నిర్వహించే రాస్తారోకో లలో భాగంగా మధురవాడ జరిగే రాస్తారోకో లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు దొడ్డి అప్పలరాజు, ఎం డి బేగం, డి కొండమ్మ, పి రాజశేఖర్, కె జగ్గస్వామి, ఎల్ పద్మ, ఎస్ కె సల్మా తదితరులు పాల్గొన్నారు.

# జానకిరామపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధిపై కృషి చేస్తా



**రోలుగుంట , జూన్ 07 ( మనం న్యూస్ ) :** రోలుగుంట మండలం జానకిరాంపురం గ్రామంలోప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పై అభియోగాలపై మీడియా సమావేశంలో పర్సన్ ఇంచార్జి బలిజ మహారాజు మాట్లాడుతూ ఈ సొసైటీ కి సెప్టెంబర్ 2025న నేను పర్సన్ ఇంచార్జి నియమించబడడం జరిగింది నాటి నుండి నేటి వరకు ఒక్క చిన్న పొరపాటు లేకుండా ఈ సొసైటీని నడుపుతున్నాము. నేను రాకముందు ఈ సొసైటీ పై ఎన్నో అవినీతి ఆరోపణలు పత్రికాముఖంగా వచ్చాయి దీనికి సంబంధించి ప్రభుత్వం 51 ఎంక్వయిరీ ఆదేశించడం జరుగుతూ ఉండడం జరుగుతుంది. 51 ఎంక్వయిరీ ఆపమని ఒక ప్రజా ప్రతినిధి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చి ఆపించారు . ఈ విషయాన్ని సరైన సమయంలో బహిర్గతం చేస్తాను. ఈ సొసైటీలో లక్షలాది రూపాయలు దుర్వినియోగం జరిగాయని ఈ సొసైటీలో పనిచేసిన ఇద్దరు ఉద్యోగులు పలు కారణాలపై నేను రాకముందే సస్పెండ్ కావడం జరిగింది. వారి సస్పెండ్ చేసిన తర్వాత ఈ సొసైటీలో జరిగిన అక్రమాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు వారిని సస్పెండ్ చేసినప్పటి నుంచి నేను వచ్చేవరకు మధ్యలో ఉన్న అఫీషియల్ పి ఐ సి లు ఎటువంటి చర్యలకు ఉపక్రమించలేదు. సస్పెండ్ అయిన ఉద్యోగస్తులపై ఆరు నెలల తర్వాత ఉద్యోగం ఇవ్వాల్సి ఉన్నా దానికి సంబంధించిన విచారణను చేపట్టలేదు. దీనిపై సమగ్ర విచారణని కోరుతూ నేను వచ్చిన తర్వాత ఒక ఎంక్వయిరీ అధికారిని వేసి దీనిపై విచారణ చేయిం చాం. సదరు ఎంక్వయిరీ అధికారి ఇద్దరు ఉద్యోగస్తుల అభియోగాల్ని నిర్ధారించారు కావున వారి పై చర్యలు తీసుకున్నాం. అయితే సదరు ఉద్యోగస్తులు తమను ఉద్యోగం నుంచి తొలగించడం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకమని , తమపై అభియోగాలు ఉన్నాయి కానీ ఎక్కడ నిరూపితం కాలేదని మరల మాకు అప్పీల్ చేశారు ఇద్దరు ఎంప్లాయిస్ అభ్యర్థులను మరియు డొమెస్టిక్ ఎంక్వయిరీ అధికారి వారి విచారణ నివేదికను లీగల్ ఒపీనియన్ కు పంపించిన తర్వాత లీగల్ ఒపీనియన్ ప్రకారం వారిపై విచారణ నిబంధనలకు అనుగుణంగా జరగలేదని అలాగే వారిపై ఉన్న అభియోగాలు ఖరారు కాలేదని కేవలం అభియోగాలు మాత్రం మోపి ఉన్నారని నిర్ధారించుకున్న తర్వాత వారు ఇరువురిని మరల ఉద్యోగుల్లోకి తీసుకోవడం జరిగింది. అని తెలిపారు . ఈరోజు అభియోగాలు మోపబడి ఉన్న ఇద్దరు ఉద్యోగస్తులపై రోజువారి ఆరోపణలు చేస్తున్నారు కానీ నేను రాకముందు డిసిసిబి కానీ కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ గాని వారిపై కనీసమైన చర్యలు కూడా ఎప్పుడూ తీసుకోలేదు.. అలాగే ఈ సొసైటీలో సభ్యుల నుంచి వసూలు కావలసిన కోట్లాది రూపాయల సొమ్ముకు సంబంధించి తీసుకున్న చర్యలు ఎంత మేరకు సఫలం అవుతున్నాయో అనే విషయం డిసిసిబి పట్టించుకోలేదు కోపరేటివ్ డిపార్ట్మెంట్లో పట్టించుకోలేదు. మేము వచ్చిన తర్వాత చాలామందికి నోటీసులు ఇవ్వడం అలాగే రిక్వెస్ట్ చేయడం కూడా జరుగుతూ వస్తుంది. అదే సమయంలో దీనికి బాధ్యులైన అధికారులు కానీ కొంతమంది సొసైటీ మెంబర్లు కానీ వారిపై నిర్ధారణ జరిగితే వారికి కూడా చట్టబద్ధంగా శిక్షలు పడతాయి . ఇక్కడ 2024 జూన్ నుంచి 2025 సెప్టెంబర్ పనిచేసిన అధికారులు ఈ సొసైటీ అక్రమాలపై ఎటువంటి చర్యలు తీసుకున్నారు అనేది ఒక సమగ్ర నివేదికను రూపొందిస్తున్నాం. ఈ అధికారులు కూడా ఒత్తిళ్లకు లోబడి పని చేసి ఉంటే రాష్ట్ర కోపరేటివ్ కమిషనర్ గారికి తెలియజేసి వారిపై కఠిన చర్యలు తీసుకోమని కోరతాం. జానకిరాంపురం సొసైటీ అవినీతిపై మండిపడ్డ జనసేన సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ గండి సింహాద్రి. ఈరోజు జరిగిన ప్రెస్ మీట్‌లో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ గండి సింహాద్రి గారు సొసైటీ అవినీతి అక్రమాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన కీలక వ్యాఖ్యలు: సొసైటీ నాశనానికి వారే కారణం: జానకిరాంపురం సొసైటీ పూర్తిగా అవినీతిమయం కావడానికి, అది ఈ స్థితికి చేరుకోవడానికి కొమరోలు వైసిపి నాయకులే ప్రత్యక్ష కారణం. వారి అక్రమాల వల్లే ఈరోజు సొసైటీ తీవ్రంగా నష్టపోయింది. అనితెలిపారు

# విత్తనబంతులు వేగవంతంగా తయారు చేయాలి

**మరుపాక విత్తన బంతుల తయారీ కేంద్రం పరిశీలన : జిల్లా సామాజిక అటవీ అధికారి సోమ సుందరం**

**చోడవరం / అనకాపల్లి , జూన్ 07 ( మనం న్యూస్ ) :** విత్తన బంతుల వేగవంతంగా తయారు చేయాలని జిల్లా సామాజిక అటవీ అభివృద్ధి అధికారి సోమ సుందరం సూచించారు. అనకాపల్లి జిల్లా చోడవరంలో రేంజ్ కార్యాలయాన్ని ఆదివారం ఆయన సందర్శించి రేంజ్ లో ఉన్న వన సేవకులు తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,అటవీ శాఖ మంత్రి,పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు విత్తనవంతులు తయారుచేసి వాటి ద్వారా అడవుల అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అనకాపల్లి జిల్లాలో 8 లక్షలు విత్తన బంతుల తయారు చేసే విధంగా లక్ష్యం పెట్టుకోవడం జరిగిందన్నారు.వన సేవకులందరూ ఇచ్చిన లక్ష్యం ప్రకారం నాలుగు రోజుల్లో విత్తన బంతులు తయారు చేయాలని సూచించారు. చోడవరంలో తయారుచేసిన విత్తన బంతులు పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ విధంగా అందరూ తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి కే జగదీశ్వరరావు, సెక్షన్ అధికారి జె రమణ, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసు. కొండలరావు, నర్సరీ ఇన్చార్జ్ .అర్జున,ముత్యాలు దుర్గ నాయుడు, మోహన్, కెవి రమణ.ఎస్ శ్రీనివాసు. గంగరాజు పాల్గొన్నారు.

# జివిఎంసి లో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- పునర్వ్యవస్థీకరణ చెందిన 10 జోన్ లలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహణ : జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ , ఈస్ట్, వెస్ట్, సౌత్ ,నార్త్, పెందుర్తి ,గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయాల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2026 జూన్ 08 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై 2026 జూన్ 08 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు జివిఎంసి కమిషనర్ తెలియచేశారు. జీవీఎంసీ వెస్ట్ జోన్ కార్యాలయం 52 వ వార్డు లో గల ఎన్. ఎ .డి కొత్త రోడ్డు , గౌరీ నగర్ లో పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం నందు ఏర్పాటు చేయడమైనది. నార్త్ జోన్ కార్యాలయం 51 వ వార్డులో మాధవధార ఉడా లేఅవుట్, ఆర్ . టి. ఎ ఆఫీస్ రోడ్డు, పంప్ హౌస్ వెనుక ఉత్తర నియోజకవర్గం కార్యాలయం లో ఏర్పాటు చేయడమైనది. అగనంపూడి జోన్ కార్యాలయం 85వ వార్డులో పెదమడక, శివాలయం రోడ్డు , వినాయక టెంపుల్ సమీపములో గల రాజీవ్ గాంధీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయడమై నది. కావున ప్రజలు ఈ పై జోన్ల ప్రదేశాలను గమనించవలసిందిగా కోరుచూ ,మిగిలిన అన్ని జోన్ల కార్యాలయాలు యధాస్థానంలో ఉన్నవని తెలియపరచడమైన దన్నారు.

# స్వర్ణ వార్డు సచివాలయాల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించండి

**ప్రతి వార్డు ప్రత్యేక అధికారి రోజూ ఒక గంట, వారానికి ఒక పూట క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించాలి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

**విశాఖపట్నం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలోని స్వర్ణ వార్డు సచివాలయాల పనితీరు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సేవల అందజేతపై మరింత సమర్ధవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని ( వార్డు స్పెషల్ ఆఫీసర్లు )వార్డు ప్రత్యేక అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ పరిధిలో గల 98 వార్డుల వార్డు ప్రత్యేక అధికారుల సమీక్ష సమావేశాన్ని విశాఖపట్నం జిల్లా స్వర్ణగ్రామం - స్వర్ణవార్డు అధికారి పూర్ణిమా దేవి, జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.ఎం. సత్యవేణి, హౌసింగ్ బోర్డు ఇంచార్జి ప్రాజెక్టు డైరెక్టర్ కె .సూరిబాబు లతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో , అలాగే జోన్ల జోనల్ కమిషనర్లు తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జీవీఎంసీ పరిధిలో నియమించబడిన 98 మంది వార్డు ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి అధికారి రోజూ కనీసం ఒక అరగంట గంట సమయం వార్డు సచివాలయాల పనితీరును పరిశీలించడంతో పాటు, వారానికి ఒక పూట క్షేత్రస్థాయిలో గడిపి స్వర్ణ వార్డు కార్యదర్శుల సేవలను పర్యవేక్షించాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది హాజరు, ఆధార్ సేవలు, ప్రభుత్వ ధ్రువపత్రాల జారీ, సేవా రుసుముల వసూళ్లు, ఐటీ పరికరాల పనితీరు, ప్రభుత్వ ప్రచార సామగ్రి ప్రదర్శన, సంక్షేమ పథకాల అమలు, రికార్డుల నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. వార్డులలో ముఖ్యంగా పారిశుద్ధ్య పనుల నిర్వహణను పర్యవేక్షించాలని, అలాగే ఏవైనా



సంఘటనలు అనగా అగ్ని ప్రమాదాలు ,తుఫానులు, ప్రకృతి వైపరీత్యాలు, పాద భవనాలు కోల్పోవడం వంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే అప్రమత్తమై అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలని వార్డు ప్రత్యేక అధికారులకు కమిషనర్ సూచించారు. అలాగే ఏవైనా సమస్యలను గమనించినట్లయితే వాటి పరిష్కారానికి అనుగుణంగా జోనర్ కమిషనర్లకు, అదనపు కమిషనర్( జనరల్) కు, కమిషనర్ కు తెలియపరచాలన్నారు. అదేవిధంగా ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత శాఖల సమన్వయంతో వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వర్ణ వార్డు సచివాలయాలు ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించే ప్రధాన కేంద్రాలుగా ఉన్నందున, వాటి పనితీరు మెరుగుపడేలా వార్డు ప్రత్యేక అధికారులు వారధిగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సేవల అందజేతలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు. సమావేశంలో వార్డు ప్రత్యేక అధికారులకు వారి బాధ్యతలు, తనిఖీ విధానాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో అనుసరించాల్సిన చర్యలపై వివరంగా అవగాహన కల్పించారు. జోనల్ కమిషనర్లు వారానికి ఒకరోజు తమ పరిధిలోని స్వర్ణ వార్డు సచివాలయాలను క్రమం తప్పకుండా సందర్శించి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామం- స్వర్ణ వార్డు సచివాలయాల మోనిటరింగ్ ఓ ఎస్ డి శాంతకుమారి, 98 వార్డుల వార్డ్ స్పెషల్ ఆఫీసర్లుగా విధులు నిర్వహిస్తున్న ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు, ఏపీడీలు, సహాయక ఇంజనీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, టిపిబివోలు పాల్గొన్నారు.




# సమ్మర్ కోచింగ్ క్యాంప్ లతో విద్యార్థుల్లో క్రీడాసక్తి : గంటా

**భీమునిపట్నం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** విద్యార్థుల్లో క్రీడాసక్తి కలిగించడానికి సమ్మర్ కోచింగ్ క్యాంప్ లు ఉపయోగపడతాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మధురవాడ జోన్ పరిధిలో శనివారం జరిగిన జీవీఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడలకు కూటమి ప్రభుత్వం విశేషమైన ప్రాధాన్యమిస్తోందని, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభాపాటవాలు కనబరిచిన క్రీడాకారులకు ఉన్నతోద్యోగం, నగదు, ఇంటి స్థలంతో పాటు అకాడమీ ఏర్పాటు కోసం స్థలాన్ని అందజేస్తోందని వివరించారు. బాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుకు అకాడమీ కోసం విశాఖలోనే భూమి కేటాయించారన్నారు. గచ్చిబౌలి మాదిరిగా కొమ్మాదిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్.. అంతర్జాతీయ దివ్యాంగులు స్టేడియాన్ని నిర్మించనున్నట్టు తెలిపారు. విశాఖను క్రీడా హబ్ గా చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో క్రీడా కోటా అమలు చేస్తున్నామన్నారు. 15 ఏళ్ల యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీలా క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే సంకల్పంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. క్రీడల కోసం విస్తృత సౌకర్యాలను కల్పించడమే కాకుండా అన్ని విధాలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అనంతరం కరాటే, తైక్వాండో, బాక్సింగ్, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్,




షూటింగ్ గేమ్, బాడ్మింటన్, యోగా, కబడ్డీ, అథ్లెటిక్స్, నెట్ బాల్, హ్యాండ్ బాల్ తదితర క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు టీ షర్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు అయ్యప్ప నాయుడు, ఎం.విజయ్ కుమార్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మాన్యాల సోంబాబు, పిల్లా వెంకట్రావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, కంటుభుక్త రామానాయుడు, గరే గుర్నాథ్, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ, లొడగల జానకిరాం, చెట్టుపల్లి సన్యాసిరావు, గరే సదానంద, కాళ్ల నగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణాల కేనా రాజ్యసభ సీట్లు !!?

**- ఎస్టీల దరిచేరని రాజ్యసభ సీట్లు!??**
**- గిరిజనులలో ప్రారంభమవుతున్న వ్యతిరేకత!??**

**అల్లూరి జిల్లా , జూన్ 07 ( మనం న్యూస్ ) :** స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి స్వతంత్ర పరిపాలన ప్రారంభమైనప్పటి నుండి అగ్రవర్ణాలకి ఆధిపత్యం లభిస్తుంది తప్ప గిరిజన తెగలకు సుమచిత స్థానం లభించడం లేదనడానికి నిదర్శనాలు ఎన్నో. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన తమకు అనుకూలంగా ఉన్న తమ అనునయులకే పగ్గాలు అందించేందుకు కృషి చేస్తున్నారే కానీ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన గిరిజనులను పట్టించుకోవడంలేదని నాటి నుండి నేటి వరకు గిరిజనులలో మనోవేదన కొనసాగుతూనే ఉంది. రిజర్వేషన్ల పేరుతో ఎన్నికల్లో సీట్లు కేటాయించే నేతలు గిరిజనులు అధికంగా ఉన్నచోట్ల వారికి టిక్కెట్లు ఇవ్వడం ప్రారంభించారు. అది వారి స్వలాభం కోసం వారు పదవులను పొందేందుకు అధిక ఎమ్మెల్యేలు గెలవాలని ఎంపీలు గెలవాలని భావించి మొక్కుబడిగా టిక్కెట్లు ఇస్తున్నారని అభిప్రాయాలు లేకపోలేదు. అయితే ఇన్నేళ్లు అవుతున్న రాజ్యసభలో గిరిజనులకు అవకాశం లభించకపోవడం వీరు చేసుకున్న పాపమో లేక అగ్రవర్ణాల శాపమో అంతు చిక్కడం లేదని గిరిజన సంఘ నేతలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రాజ్యసభ సీట్లు కేటాయించిన ప్రభుత్వం లో గిరిజనులకు అవకాశం దక్కకపోవడంతో గిరిజనులు మండిపడుతున్నారు. రాజ్యసభ సభ్యుల సీట్లు యెప్పుడు అగ్ర కులాల వారికేన ఎస్టి లకు ఇవ్వరా! అని కొంతమంది గిరిజన సంఘ నేతలు ప్రశ్నిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ప్రస్తుతం ఏర్పడిన అల్లూరి జిల్లా నుంచి బొర్ర విజయరాణి, ఆమె భర్త నాగరాజు పార్టీకి కృషి చేస్తూ పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు చేశారని, అప్పట్లో పాడేరు నియోజకవర్గంగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీని గ్రామ గ్రామానికి తీసుకువెళ్లి







గ్రామాల్లో చైతన్యం తీసుకు వచ్చిన కుటుంబీకులు వారేననీ, నేడు రహదారులు ఏర్పడి ప్రతి గ్రామానికి జీపులు కార్లు వెళ్తున్నాయి కానీ నాడు కాలినడకన ప్రయాణించి ప్రచారం చేయాల్సిన పరిస్థితి ఉన్నప్పుడు పార్టీ విజయానికి వారి కృషి ఎంత వర్ణించినా కష్టమేననీ, విజయ రాణి పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీకి సేవలు అందిస్తూఉన్నారు. నేటికీ ఆ కుటుంబానికి ఎటువంటి పదవులు లభించలేదని అయినప్పటికీ పార్టీకి కృషి చేస్తూనే ఉన్నారన్నారానే ఈ ప్రాంతంలో అధికంగా ప్రజలు చెబుతున్నారు. ఒక్క విజయ రాణి యే కాకుండా, తెలుగుదేశం పార్టీ కోసం నాటి నుండి నేటి వరకు తమ స్థిర ఆస్తులను విక్రయిస్తూ పార్టీ అభివృద్ధికి సహకరించిన అనేకమంది ఉన్నారని అటువంటి వారిని గుర్తించి గిరిజనులకు సైతం రాజ్యసభలో సీట్లు దక్కేలా చూడాలని ఈ విషయం తెలుగుదేశం పార్టీ అధిష్టానం దృష్టి సారించాలని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పలువురు గిరిజన సంఘ నేతలు గిరిజన నేతలు తెలుగుదేశం పార్టీ అభిమానులు కోరుతున్నారు.

## రాజ్యసభకు నామినేషన్ వేసిన జనసేన రమేష్



**విశాఖపట్నం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** రాజ్యసభకు జనసేన పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన లింగమనేని రమేష్ కి దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన నామినేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని లింగమనేని రమేష్ ని అభ్యర్థిగా జన సేన తరుపున ప్రతిపాదించారు. ప్రజాసేవకు అంకిత భావంతో పనిచేస్తున్న రమేష్ రాజ్యసభ సభ్యులుగా కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం సమర్థవంతంగా పనిచేస్తారని ఆకాంక్షించారు .ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం రాజ్యసభ వేదికగా బలమైన స్వరాన్ని వినిపిస్తూ రాష్ట్రానికి మరింత సేవ చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక్కరోజు..ఐదు గ్రామాలు.. ఎమ్మెల్యే బండారు అభివృద్ధి బాట



**దేవరపల్లి , జూన్ 07 ( మనం న్యూస్ ) :** మండలంలో సోమవారం 08-06-2026న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దేవరపల్లి మండలంలో పర్యటన చేయనున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వరుసగా ఐదు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. 10:00కు ఎన్ జి నగరం, 10:30కు వేచలం, 11:00కు కలిగొట్ల, 11:30కు తిమిరం, 12:00కు వాకపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరుకావాలని మండల కమిటీ కోరింది. పర్యటన నేపథ్యంలో గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# సీఎస్‌డీటీపై ఆరోపణలు నిరాధారం..రేషన్ డీలర్ల సంఘం

**ఇచ్చాపురం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లా, ఇచ్చాపురం మండలం, మున్సిపాలిటీ పరిధిలోని రేషన్ డీలర్లు పౌరసరఫరాల శాఖ సీఎస్‌డీటీపై ఇటీవల ఓ వార్తాపత్రికలో ప్రచురితమైన ఆరోపణలను ఖండించారు. తహసీల్దార్‌కు సమర్పించిన వినతిపత్రంలో వారు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. వినతిపత్రం ప్రకారం, సీఎస్‌డీటీ మరియు రేషన్ డీలర్ల మధ్య అక్రమ వసూళ్లు జరుగుతున్నాయంటూ ప్రచురితమైన కథనం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. 2025 జూన్ నుంచి ఇప్పటివరకు సీఎస్‌డీటీ ప్రతి నెలా రేషన్ దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సరుకులు పంపిణీ చేస్తున్నామని, ఇప్పటివరకు వినియోగదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని వివరించారు. ఇచ్చాపురం మండలంలో రేషన్ పంపిణీ వ్యవస్థ దాదాపు 60 సంవత్సరాలుగా కొనసాగుతోందని, ఎప్పుడూ అవకతవకలకు తావు ఇవ్వలేదని పేర్కొన్నారు. పత్రికా ప్రతినిధుల పట్ల తమకు గౌరవం ఉందని, అయితే వాస్తవాలు తెలుసుకుని మాత్రమే



వార్తలు ప్రచురించాలని కోరారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, సంబంధిత వార్తను ప్రచురించిన వారు తమ తప్పును సరిదిద్దుకుంటారని ఆశిస్తున్నామని ఇచ్చాపురం రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఇచ్చాపురం మున్సిపాలిటీ, మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# జననేతపల్లా కు ఘన నివాళులు : మాజీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్)

**గాజువాక , జూన్ 07 ( మనం న్యూస్ ) :** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ శాసనసభ్యులు స్వర్గీయ పల్లా సింహాచలం ప్రధమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ జివిఎంసి 87వ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొని ముందుగా పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పల్లా సింహాచలం సేవలను గుర్తు చేసు కున్నారు. ఈ



కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు, డివి అప్పారావు, దానయ్య, బొడ్డేటి సత్తిబాబు, ఆదినారాయణ, జీవి రమణ,కడుపుట్ల శ్రీను, భాగ్యలక్ష్మి, సన్యాసిరావు, సూరిబాబు, దొర, సింహాద్రి, వెంకటేస్వర్లు, రమేష్, కణితి ఈశ్వరరావు, బొండా అప్పలనాయుడు, బల్రెడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## రైల్వే తత్కాల్ బుకింగ్‌లో సాంకేతిక సవాళ్లు

### మెరుగైన సేవల కోసం ఆశలు




**ఆనందపురం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులు ప్రతిరోజూ రైల్వే ప్రయాణంపై ఆధారపడుతుంటారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వచ్చినప్పుడు 'తత్కాల్' సేవలు ఎంతో కీలకంగా మారుతాయి. అయితే, డిజిటల్ విధానంలో తత్కాల్ టికెట్ల బుకింగ్ ప్రక్రియలో ప్రయాణికులు కొన్నిసార్లు సాంకేతికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వీటిపై రైల్వే శాఖ మరింత దృష్టి సారిస్తే ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నది ప్రయాణికుల అభిప్రాయం. బుకింగ్ ప్రక్రియలో సాంకేతిక అంశాలు ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ ద్వారా టికెట్ బుక్ చేసుకునే క్రమంలో, వేల సంఖ్యలో ప్రయాణికులు ఒకేసారి లాగిన్ అవ్వడం వల్ల సర్వర్లపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ సందర్భంలో ప్రయాణికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న అంశాలు: ఆన్‌లైన్ బుకింగ్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే భారీ ట్రాఫిక్ ఉండటం వల్ల, వెబ్‌సైట్ ప్రతిస్పందన నెమ్మదించడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా ఆధార్ అనుసంధానంతో కూడిన ఓటీపీ ప్రక్రియ అందుబాటులో ఉంది. అయితే, పీక్ అవర్స్ సమయంలో నెట్‌వర్క్ రద్దీ వల్ల ఈ ఓటీపీ లు అందుకోవడంలో కొన్నిసార్లు జాప్యం జరుగుతోంది. ఇది టికెట్ బుకింగ్ ప్రక్రియను పూర్తి చేయడంలో ప్రయాణికులకు సవాలుగా మారుతోంది.ప్రయాణికుల సాంకేతికత ఎంత పురోగతి సాధించినా, ఇంకా మెరుగుపరచాల్సిన అంశాలు ఉన్నాయని ప్రయాణికులు భావిస్తున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి రైల్వే శాఖ మరిన్ని చర్యలు తీసుకోవాలని వారు కోరుకుంటున్నారు: బుకింగ్ సమయాల్లో వచ్చే రద్దీని తట్టుకునేలా సర్వర్ సామర్థ్యాన్ని మరింత పెంచడం ద్వారా వెబ్‌సైట్ వేగాన్ని పెంచవచ్చు. ధ్రువీకరణ ప్రక్రియలో జాప్యం లేకుండా, మెరుపు వేగంతో సందేశాలు వచ్చేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై దృష్టి సారించవచ్చు. బుకింగ్ ప్రక్రియను మరింత సరళతరం చేయడం ద్వారా, సాంకేతిక పరిజ్ఞానంపై తక్కువ అవగాహన ఉన్న సామాన్య ప్రయాణికులు కూడా ఇబ్బంది లేకుండా టికెట్లు పొందే అవకాశం ఉంటుంది. రైల్వే శాఖ ఇప్పటికే ప్రయాణికుల కోసం అనేక ఆధునిక సౌకర్యాలను కల్పిస్తోంది. అదే విధంగా, ఈ చిన్నపాటి సాంకేతిక ఇబ్బందులను కూడా పరిష్కరిస్తే, డిజిటల్ రైల్వే సేవలు దేశవ్యాప్తంగా ప్రయాణికులకు మరింత చేరువవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సామాన్యుడిపై వంటగ్యాస్ భారం..!!

## కట్టెల పొయ్యే శరణ్యమా..?

**ఆనందపురం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** దేశవ్యాప్తంగా నిత్యావసర ధరల పెరుగుదల సామాన్య ప్రజల నడ్డి విరుస్తోంది. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలతో అల్లాడుతున్న సామాన్యుడిపై, తాజాగా వంటగ్యాస్ ధరల పెంపు పిడుగులా పడింది. పెరిగిన ధరలతో గృహిణుల బడ్జెట్ తలకిందులవుతోంది. మరోవైపు, ఇంధన సంక్షోభాన్ని అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు అడుగులు వేస్తోంది.

**వంటగ్యాస్ ధర మళ్ళీ పెంపు..**

గ్యాస్ సిలిండర్ ధరను మరోసారి పెంచుతూ నిర్ణయం వెలువడింది. తాజాగా సిలిండర్‌పై రూ. 29 పెంచుతూ కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ పెంపుతో గతంలో రూ. 913గా ఉన్న గ్యాస్ ధర, ప్రస్తుతం రూ. 942కు చేరుకుంది. పెరిగిన ఈ ధరలు నేటి నుంచే అమల్లోకి వచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల హెచ్చుతగ్గుల కారణంగానే ఈ భారాన్ని ప్రజలపై వేయాల్సి వస్తుందని అధికార వర్గాలు చెబుతున్నప్పటికీ, సామాన్యులు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్న ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ప్రత్యామ్నాయ ఇంధనం: అందుబాటులోకి 'ఇు-85' పెట్రోల్**

ధరల మంటల మధ్య కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో కొత్త రకం ఇంధనమైన E-85' పెట్రోల్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇంధన ధరల నియంత్రణలో భాగంగా మరియు కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యంతో ఈ ఇంధనాన్ని ప్రవేశపెట్టారు.

**E-85 పెట్రోల్ ప్రత్యేకతలు:**



తక్కువ ధర: సాధారణ పెట్రోల్‌తో పోలిస్తే ఇు-85 ధర చాలా తక్కువ. ఢిల్లీలో ప్రస్తుతం లీటర్ ఇు-85 పెట్రోల్ ధరను రూ. 82.12గా నిర్ణయించారు. ఆర్థిక ప్రయోజనం.. ఈ ధర ప్రస్తుతం అందుబాటులో ఉన్న CNG ధర కంటే తక్కువగా ఉండటం గమనార్హం. ఇది వాహనదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. పర్యావరణ హితం: ఇది పర్యావరణానికి తక్కువ హాని కలిగించే ఇంధనం కావడంతో, భవిష్యత్తులో వాహన కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఇది తోడ్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీలో ప్రారంభమైన ఈ విధానం, దశలవారీగా దేశవ్యాప్తంగా విస్తరిస్తే వాహనదారులకు ఇంధన ఖర్చుల భారం తగ్గే అవకాశం ఉంది. అయితే, వంటగ్యాస్ వంటి నిత్యావసరాల ధరలను నియంత్రించాలని, సామాన్యుడిపై ఆర్థిక భారంతగ్గించాలని సామాజిక వేత్తలు, ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# వైభవంగా శ్రీ సత్తెమ్మ మరిడిమాంబ అమ్మవారి పండుగ

### భక్తిశ్రద్ధలతో భక్తుల పూజలు ప్రసాదవితరణ అన్న సమారాధన

**సింహాచలం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** అడవివరం శ్రీనివాస్ నగర్ పరిసర 14 గ్రామాల ప్రజల పొలిమేర దేవతగా పూజలు అందుకుంటున్న శ్రీ సత్తెమ్మ మరిడిమాంబ అమ్మవారి మారువారం పండుగ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ అర్చకులు రాళ్లపల్లి కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో తెల్ల వారుజామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేలు కొలుపు గావించి ఆరాధన నిర్వహించారు అనంతరం అమ్మవారిని సర్వాభరణాల తో అందంగా అలంకరించి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు పలువురు భక్తులు గోత్ర నామాలతో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అంద జేశారు అలాగే ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షులు పి వెంకట్రావు ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు ఆలయం వద్ద ప్రసాద వితరణ పలువురు భక్తులకు ప్రత్యేక వంటకాలతో అన్న దానం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ పొలి మేర దేవతగా పూజలు అందుకుంటున్న సత్తెమ్మ మరిడిమాంబ అమ్మవారి ఆశీస్సులు ఆయా గ్రామాల ప్రజలందరి పైన ఉండాలని దుష్ట శక్తుల నుంచి అందర్నీ అమ్మవారు చల్లగా కాపా డాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త బివి కృష్ణారెడ్డి పలువురు సేవకులు పాల్గొన్నారు.

**అప్పన్న దర్శనం అపురూపం**



సింహాద్రినాథుడును దర్శించుకుంటే సర్వ పాపాలు హరించుకు పోతాయని వారి కుటుంబాలకు భోగ భాగ్యాలు కలుగుతాయని ఐశ్వర్యం సిద్ధిస్తుందని పురాణ ఇతిహాసాలు చెబుతున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి అప్పన్న ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు గంట్ల శ్రీను బాబు అన్నారు ఆదివారం మెట్లు మార్గంలో ఉన్న స్వామి నిజరూపం దర్శించు కున్నారు ఈ సందర్భంగా తొలి పావంచ వద్ద గంట్ల శ్రీనుబాబు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించి స్వామి దర్శన భాగ్యం చేసు కున్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**అమరావతి , జూన్ 07 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు సంస్థల్లో దాదాపు 3 లక్షల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్, వర్కర్స్ జెఎసి గౌరవాధ్యక్షులు ఎ.వి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేయించుకుంటూ నెలకు కేవలం రూ.15 వేలు వేతనం చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడలోని ఎంబివికెలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ మినిమం టైమ్ స్కేల్ (ఎంటిఎస్) అమలు చేయకుండా గత ప్రభుత్వం అన్యాయం చేస్తే ఈ ప్రభుత్వం గత రెండేళ్లుగా అదే విధంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఎంటిఎస్‌ను అమలు చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగానే రెగ్యులర్ చేయాలన్నారు.

# సింహాచలం కి ఘన నివాళులర్పించిన టిడిపి పల్లా

**విశాఖపట్నం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** తన తండ్రి పల్లా సింహాచలం జ్ఞాపకార్థం గాజువాక నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా సభ్యత్వం తీసుకొని అకాల మరణం పొందిన 200 మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 10.000 వేల రూపాయలు చొప్పున సొంత నిధులను పల్లా శ్రీనివాసరావు వారి సోదరుడు పల్లా శంకర్రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ. సర్పంచ్ గా కార్మిక నాయకుడిగా. శాసనసభ్యుడిగా సభ్యుడిగా తాను నమ్ముకున్న సిద్ధాంతానికి రాజీపడకుండా ప్రజల పక్షాన పనిచేసి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయమైన స్థానం ఏర్పరచుకున్నారన్నారు .తన తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో విలువలతో కూడుకున్న రాజకీయాలు చేస్తూ. నీతి నిజాయితీలతో కూడుకున్న. ప్రజా సేవ చేస్తున్నారన్నారు.. తన





కుటుంబానికి అన్న నందమూరి తారక రామారావు నుంచి ప్రస్తుత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, వర్కింగ్ అధ్యక్షులు లోకేష్ బాబు వరకు. ఎంతో గుర్తింపునిచ్చి వాళ్ళ కుటుంబ సభ్యుడిగా నన్ను గౌరవిస్తున్నారన్నారు.

ఇంత గౌరవాన్ని ఇచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను తాను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 67వ కార్పొరేటర్ మాజీ పల్లా శ్రీనివాసరావు 76వ వార్డు మాజీ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు. 87వ మాజీ కార్పొరేటర్ బోండా జగన్. 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు.. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పులి రమణారెడ్డి. ఎల్లపు ప్రసాదు. రాష్ట్ర డైరెక్టర్లు మొల్ల పెంటిరాజు గుర్రం నూకరాజు. నల్లూరి సూర్యనారాయణ. వెన్నెల ఈశ్వరరావు ఈశ్వరరావు. వార్డ్ అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జిలు. టిడిపి నాయకులు, ప్రసాదుల శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త. ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా మందిరం వార్షికోత్సవ వేడుకలు



**ఆనందపురం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం గొట్టిపల్లిలోని శ్రీ సత్యసాయి ఇంటిగ్రేటెడ్ సేవా మందిరం 9వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర సంకీర్తన, రుద్రాభిషేకం, పల్లకి సేవ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు పి.ఆర్.ఎస్.ఎన్. నాయుడు, జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ ఆర్.ఏ. నాయుడు, సిటీ సమితి కన్వీనర్ సాయికుమార్, జిల్లా గ్రామ సేవల కోఆర్డినేటర్ అప్పారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పి.ఆర్.ఎస్.ఎన్. నాయుడు మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి ఇంటిగ్రేటెడ్ సేవా మందిరాన్ని కేంద్రంగా చేసుకుని గత తొమ్మిదేళ్లుగా గొట్టిపల్లి పరిసర గ్రామాల్లో అనేక ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భజన మండలిగా ఉన్న గొట్టిపల్లి సమితి పరిధిలోని ఆనందపురం, చందక, వెంకటాపురం, ఏనుగులపాలెం ప్రాంతాల్లో ఇకపై మరింత విస్తృతంగా ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఉదయం సమితి ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ వి. కృష్ణమూర్తి రాజు ఆధ్వర్యంలో రుద్రాభిషేకం నిర్వహించారు. సమితి కన్వీనర్ కోరాడ తమ్మునాయుడు దంపతులు, భజన మండలి కన్వీనర్ డి. పి. రాజు దంపతులు శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల విశాఖపట్నం జోన్ కోఆర్డినేటర్ ఎం.వి.ఎస్. సాయికుమార్, సమితి కోఆర్డినేటర్ దబ్బీరు విజయ్‌కుమార్, కన్వీనర్లు కె. తమ్మునాయుడు, డి. పి. రాజు, యూత్ జాయింట్ కోఆర్డినేటర్ దబ్బీరు శరత్‌కుమార్, బాలవికాస్ కోఆర్డినేటర్ డి.వి. సంతోష్ కిరణ్, సేవాదళ్ కోఆర్డినేటర్ భి. సత్యం, ఇతర కోఆర్డినేటర్లు డి. భరత్, డి. కార్తిక్, కె. ఆచారి, మణికంఠ, మహిళా కోఆర్డినేటర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సినిమా డైరెక్టర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి


### భారత్ ఆదివాసీ పార్టీ డిమాండ్




**గూడెంకొత్తవీధి , జూన్ 07 ( మనం న్యూస్ ) :** పెద్ది సినిమాలో గిరిజనులను ఉద్దేశించి ఉపయోగించిన భాష ఆదివాసీ సమాజాన్ని అవమానించేలా ఉందని ఆరోపిస్తూ, సినిమా దర్శకుడు బుచ్చిబాబుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భారత్ ఆదివాసీ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కమిషన్లు తక్షణమే జోక్యం చేసుకుని తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. సినిమాలో ఉపయోగించిన కొన్ని పదాలు ఆదివాసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని, అలాంటి భాషను సెన్సార్ బోర్డు ఎలా అనుమతించిందో అర్థం కావడం లేదని విమర్శించారు. ఇతర కులాలను ఉద్దేశించి ఇలాంటి పదాలు వాడితే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యేదని, ఆదివాసీలు తక్కువ సంఖ్యలో ఉన్నారనే కారణంతో వారి మనోభావాలను దెబ్బతీయడం సమంజసం కాదన్నారు. ఆదివాసీలు ఈ దేశపు మూలవాసులని, దేశ అత్యున్నత పదవిలో ఉన్న రాష్ట్రపతి కూడా ఆదివాసీ సమాజానికి చెందినవారని గుర్తు చేశారు. సినిమాలో ఉపయోగించిన అభ్యంతరకర పదాలను వెంటనే తొలగించాలని, ఈ విషయంపై సెన్సార్ బోర్డుకు నోటీసులు జారీ చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీ సమాజ గౌరవాన్ని కాపాడేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీ పార్టీ నాయకులు పండా కృష్ణమూర్తి, పోతురాజుదొర తదితరులు పాల్గొన్నారు.

# దారలమ్మ అమ్మవారిని దర్శించుకున్న అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

## ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కుబడులు చెల్లింపు



**గూడెంకొత్తవీధి , జూన్ 07 ( మనం న్యూస్ ) :** గూడెంకొత్తవీధి మండలంలో ప్రసిద్ధి చెందిన దారలమ్మ అమ్మవారిని అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి మొక్కుబడులు చెల్లించి ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే రోజు సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీర్ కేవీ రాజారావు కూడా దారలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తులతో కిటకిటలాడిన దారలమ్మ ఆలయం**

ఆదివారం సందర్భంగా దారలమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ కారణంగా ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. భక్తులు తమ వాహనాలను రహదారులపై నిలిపివేయడంతో కొంతసేపు ట్రాఫిక్ సమస్య తలెత్తింది. అయితే ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా బందోబస్తుకు వచ్చిన ఎస్సై యాసీన్ ఆధ్వర్యంలోని పోలీసు సిబ్బంది చొరవ తీసుకుని వాహనాలను క్రమబద్ధంగా పార్కింగ్ చేయించి ట్రాఫిక్‌ను నియంత్రించారు. దీంతో భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

# ముగిసిన వేసవి శిక్షణా శిబిరాలు





**అనకాపల్లి / చోడవరం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో, చోడవరం శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరాలు ముగిశాయి. ఈ వేసవి విజ్ఞాన శిబిరమునకు హాజరైన విద్యార్థులతో ప్రతిదినము కథల పుస్తకం చదివించడము కథలు చెప్పించడం, న్యూస్ పేపర్స్ చదివించడం జరిగిందని గ్రంథాల అధికారిని జోగేశ్వరి తెలిపారు. ఈ వేసవి శిక్షణా శిబిరము సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను చోడవరం ఇన్చార్జి లైబ్రేరియన్ ఎమ్ ఎస్ ఎల్ జోగేశ్వరి కి ప్రశంసా పత్రము అందజేసి ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెం రెడ్డి సతీష్ , కార్యదర్శి బి కుమార్ రాజు అభినందించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కి, కార్యదర్శికి ఇన్చార్జి లైబ్రేరియన్ ధన్యవాదములు తెలిపారు.

# టీడీపీలో 300 కుటుంబాల చేరిక

## పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న మంత్రి సంధ్యారాణి



**సాలూరు , జూన్ 07 ( మనం న్యూస్ ) :** కార్యక ర్తలనే పార్టీలోకి తీసుకోండి. కంత్రీ నాయకులను వద్దని పార్టీ శ్రేణులకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఆదివారం తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో పాచిపెంట మండలం కేసలి పంచాయతీ పరిధిలోని మడవలస, ఉబిగుడ్డి, షేరుకుగుడ్డి, కుమ్మరివలసతో పాటు పలు గ్రామాలకు చెందిన దాదాపు 300 కుటుంబాలు మంత్రా సమక్షంలో టీడీపీలో చేరారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుడేపు యుగంధర్, పార్టీ నాయకులు ఆకుల శ్రీను, భాస్కరరావు, వాసు ఆధ్వర్యంలో వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆమె ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కేసలి పంచాయతీ ప్రజలు పెద్దఎత్తున టీడీపీలో చేరడం గొప్ప విషయమన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ సైనికుల్లా పనిచేసి, పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముఖీ సూర్యనారాయణ, నర్సింగరావు, బాబాతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.






# ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా సిద్ధం : కలెక్టర్ అభిషిక్త్ కిశోర్


**విశాఖపట్నం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుతం ఉన్న 1,980 పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన ముసాయిదా జాబితాను ప్రచురించినట్టు జిల్లా ఎని కల అధికారి, కలెక్టర్ ఎం.అభిషిక్త్‌కిశోర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శ కాల ప్రకారం ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1,200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన చోట కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ప్రస్తుత కేంద్రాల వివరాల్లో మార్పులు, స్థానమార్పులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ముసాయిదా జాబితాను రూపొందించామన్నారు. వీటిని అన్ని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారుల కార్యాలయాలు, కలెక్టరేట్‌లో ప్రజల పరిశీలనార్థం అందు బాటులో



ఉంచామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులు, ప్రస్తుత శాసనసభ్యులు, పార్లమెం ట్ సభ్యులకు జాబితా ప్రతులను అందించామన్నారు. జాబితాల్లో అభ్యంతరాలు, సూచనలు, మార్పుల ప్రతిపాదనలను సంబంధిత ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి లేదా కలెక్టర్ కార్యాలయానికి ఈ నెల 15లోగా లిఖిత పూర్వకంగా సమర్పించాలన్నారు. వాటిని పరిశీలించి ఈసీ నిబంధనల మేరకు తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

# పరిశ్రమలకు రాచమార్గాలు..చినరాచపల్లిలో సర్వే చేస్తున్న సిబ్బంది

**మాకవరపాలెం , జూన్ 07 ( మనం న్యూస్ ) :** మండలంలో ఎంఎస్ఎంఈ పార్కుతోపాటు ప్రైవేటు రంగంలో పలు చిన్న, మధ్య తరహా పరిశ్రలు ఏర్పాటు కానుండడంతో ఆయా ప్రాంతాలకు రవాణా సదుపాయం కోసం ప్రభుత్వం కొత్తగా రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నది. ఇప్పటికే రామన్నపాలెం సెంటర్ నుంచి ఎరకన్నపాలెం మీదుగా ఎలమంచిలి మునిసిపాలిటీ పరిధిలోని పెదపల్లి వద్ద జాతీయ రహదారిని కలిపేలా సుమారు 15 కిలోమీటర్ల మేర 100 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. తాజాగా పైడిపాల నుంచి మాకవరపాలెం, శెట్టిపాలెం మీదుగా కాఫీ పొడి తయారీ కేంద్రం వరకు సుమారు ఎనిమిది కిలో మీటర్ల మేర వంద అడుగుల వెడల్పు న, చినరాచపల్లి నుంచి భీమబోయినపాలెం మెయిన్ రోడ్డు వరకు 100 అడుగుల వెడల్పున రోడ్ల నిర్మాణానికి అధికారులు ప్రణాళికలను రూపొందించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో మాకవర పాలెం మండలాన్ని పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేయాలని స్థానిక ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ చింతకాయుల అయ్యన్న పాత్రుడు విశేషంగా కృషిచేస్తున్నారు. ఇప్పటికే రాచపల్లి ప్రాంతంలో భారీ అల్యూమినియం కంపెనీ (పయనీర్) ఏర్పాటైంది. దీనికి చుట్టుపక్కల మరిన్ని పరిశ్రమల



ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. రాచపల్లి రెవెన్యూ పరిధిలోని 737 సర్వే నంబరులో 406 ఎకరాల కొండపోరంబోకు భూమిని పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇవి ప్రభుత్వ భూములు అయినప్పటికీ అనాదిగా సాగుచేసుకుంటున్న రైతులకు ఇటీవల సుమారు రూ.40 కోట్లను పరిహారంగా అందించింది. ఇందులో 150 ఎకరాలను ప్రముఖ ఎర్త్ మూవర్స్ కంపెనీ డోజ్కోకు కేటాయించారు. ఇక్కడ కంపెనీ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సంబంధిత యాజమాన్యం ఏర్పాట్లు చేస్తున్నది. టైర్ల ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం సియట్ కంపెనీ 200 ఎకరాలు కావాలని అడిగింది. మిగిలిన 56 ఎకరాలతోపాటు మరో 100 ఎకరాలను సేకరించి ఫుడ్‌ప్రాసెసింగ్ కంపెనీ ఏర్పాటు కోసం సన్నాహాలు ప్రారంభించారు. ఇందులోనే ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఆయా కంపెనీలకు రవాణా సదుపాయం కోసం జాతీయ రహదారిని అనుసంధానించేలా రహదారులు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత రామన్నపాలెం సెంటర్ నుంచి ఎరకన్నపాలెం మీదుగా ఎలమంచిలి మునిసిపాలిటీ పరిధిలోని పెదపల్లి వద్ద జాతీయ రహదారిని కలిపేలా సుమారు 15 కిలో మీటర్ల పొడవున, 100 అడుగుల వెడల్పుతో రహదారి (వాక రోడ్డు) నిర్మాణం కోసం గతంలోనే అధికారులు సర్వే చేసి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిచారు.